ప్రజాశక్తి

మంగళవారం 7 మే 2024 1

అనంతపురం శ్రీ సత్యసాయి







కళ్యాణదుర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు పెద్ద సంఖ్యలో క్యూలో నిల్చున్న అంగన్‌వాడీ సిబ్బంది

పోస్టల్ బ్యాలెట్‌కు ఎర...!

- కొన్నిచోట్ల తిరస్కరణ
- 10వ తేదీ వరకు కొనసాగనున్న ఓటింగ్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మొదలైంది. ఈనెల 13వ తేదీన సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. అంతకంటే ముందే ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులు, సిబ్బందికి ఓటు హక్కును ముందుగానే వినియోగించుకు అకవాశాన్ని పోస్టల్ బ్యాలెట్ రూపంలో కల్పించారు. ఎప్పుడూ లేని విధంగా 85 సంవత్సరాలు పైబడిన వారు వికలాంగులైన వారికి హోం ఓటింగ్ ప్రక్రియ కూడా నడుస్తోంది. ఇవన్నీ ఈనెల 10వ తేదీలోపు పూర్తి కావాల్సి ఉంది. ఈ మేరకు ఫారం 12ను అందజేసిన వారికి ఎప్పుడు... ఎక్కడ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అన్న షెడ్యూల్‌ను ఎన్నికల అధికారులు ఇచ్చారు. ఈ మేరకు ఈనెల 3వ తేదీ నుంచే ఉమ్మడి జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైంది. దీనిపై మొదట్లో కొంత సందేహాలు, గందరగోళం కూడా నెలకొంది. వాటిని ఎన్నికల అధికారులు ఇప్పటికీ కొంత వరకు నివృత్తి చేసినట్టుగానే కనిపిస్తోంది.

మొదలైన ఎరలు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మొదలవడంతో ఎరలు మొదలయ్యాయి. తమకు అనుకూలంగా ఓట్లు వేయించుకునేందుకు అభ్యర్థులు తమతమ స్థాయిల్లో ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రధానంగా ఈ ఓటింగ్‌లో పాల్గొనేది ఉద్యోగులే కాబట్టి వారిని

మిగతా 3లో

కళ్యాణదుర్గంలో ఉద్రిక్తత

- కానిస్టేబుల్ డబ్బులు పంచుతున్నాడంటూ ఫిర్యాదు
- పోలీస్ స్టేషన్ ఆవరణలో రాళ్ల దాడి
- కళ్యాణదుర్గంలో సిడిపిఒ నిర్వాకంపై సర్వత్రా విమర్శలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గంలో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఉద్రిక్తతలకు దారి తీసింది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కోసం వైసీపీ, టీడీపీ నాయకులు పోటీ పడుతున్నారు. ఉద్యోగులను తమవైపు తిప్పుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ సమీపంలో కంబదూరు మండలం ములకనూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శివ వైసిపి అభ్యర్థి తలారి రంగయ్యతో కుమ్మక్కై పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కొనుగోలు చేస్తున్నారంటూ టిడిపి నాయకులు ఆరోపించారు. కానిస్టేబుల్ డబ్బులు పంచడాన్ని ప్రత్యక్షంగా చూసి ఆతన్ని నిలదీశారు. డబ్బులు పంచుతున్న కానిస్టేబుల్‌ను నిలువరించేందుకు టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కుమారుడు అమిలినేని యశ్వంత్ ప్రయతించాడు. ఈ క్రమంలో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. వైసిపి నాయకులు కలుగుజేసుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తం అయ్యింది. పోలీస్ స్టేషన్

మిగతా 3లో



కళ్యాణదుర్గం పోలీసు స్టేషన్ వద్ద ఘర్షణ పడుతున్న టిడిపి, వైసిపి మద్దతుదారులు



హోమ్ ఓటింగ్‌పై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వి.వినోద్‌కుమార్

వేగవంతంగా హోమ్ ఓటింగ్

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సాధారణ ఎన్నికలకు సంబంధించి హోమ్ ఓటింగ్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్‌లోని కురుగుంట వద్దనున్న అన్నె ఫెర్రర్ కాలనీలో హోమ్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హోమ్ ఓటింగ్ ప్రక్రియను సకాలంలో వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతపురం రూరల్ మండలంలో హోమ్ ఓటింగ్ కింద 39 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 11 మందితో ఓటింగ్ పూర్తి చేయించినట్లు చెప్పారు. మిగిలిన వారితో కూడా త్వరగా ఓటు వేయించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ ఆఫీసర్ దివాకర్ రెడ్డి, లోకల్ సెక్టోరియల్ అధికారి, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

8న ఏపీ ఈసెట్

ఏపీ ఈసెట్ చైర్మన్, జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్.శ్రీనివాస రావు

వార్త 2లో

డిఐజిపై బదిలీ వేటు

అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డిపై ఎన్నికల సంఘం కొరాఢా ఝుళిపించింది. అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయనపై బదిలీ వేటు వేసింది.



వార్త మెయిన్‌లో

కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట భద్రత

హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు అన్బుకుమార్

ప్రజాశక్తి-హిందూపురం

కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు అన్బుకుమార్ అధికారులకు సూచించారు. సోమవారం నాడు హిందూపురం మండలం గుడ్డంపల్లి బిట్ టెక్నికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించిన గదులు, లేపాక్షి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అబ్జర్వర్ ఇమ్నా లెన్నా, ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ రామ్ చంద్ర తివారి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. అరుణ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్బుకుమార్ మాట్లాడుతు రెండు కౌంటింగ్ కేంద్రాల్లో బారికేడ్లు, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు, ఆయా నియోజకవర్గానికి సంబంధించిన సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రెండు కౌంటింగ్ కేంద్రాల్లో మీడియా ప్రతినిధులకు మీడియా పాయింట్లు ఏర్పాటు చేయించాలని సూచించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్క సిబ్బంది డ్యూటీ పాస్ కచ్చితంగా కలిగి ఉండాలని తెలిపారు. రెండు కేంద్రాల్లో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని తెలిపారు. నిరంతరం సెక్యూరిటీ భద్రత సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఆర్‌ఒలు కదిరి వంశీకృష్ణ, పుట్టపర్తి భాగ్యరేఖ, ధర్మవరం వెంకట శివసాయి రెడ్డి, మడకశిర గౌరీ శివశంకర్‌లు పాల్గొన్నారు.



బిట్ కళాశాలను పరిశీలన చేస్తున్న జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారులు

8న ఏపీ ఈసెట్

37,767 మంది విద్యార్థుల దరఖాస్తు

రాష్ట్రంలో 93, హైదరాబాద్‌లో 2 పరీక్ష కేంద్రాలు

పరీక్షకు నిమిషం ఆలస్యం అయినా అనుమతి నో

ఏపీ ఈసెట్ ఛైర్మన్, జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్.శ్రీనివాస రావు

ప్రజాశక్తి-అనంతపురం

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి అధ్వర్యంలో అనంతపురం జెఎన్‌టియు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్-2024 పరీక్ష ఈనెల 8న ఉదయం సెషన్ 9 గంటలు నుంచి 12 గంటలు వరకు, మధ్యాహ్నం సెషన్ 2-30 గంటల నుంచి సాయంత్రం 5-30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జెఎన్‌టియు పకులపతి, ఏపీ ఈసెట్ ఛైర్మన్ జివిఆర్.శ్రీనివాసరావు, కన్వీనర్ పిఆర్.భాను మూర్తి తెలిపారు. ఏపీ ఈసెట్ -2024 పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు మే 2వ తేదిన ముగిసింద న్నారు. మొత్తం 37,767 దరఖాస్తులు అందాయన్నారు. పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేవ్‌లో 93, హైదారాబాద్‌లో 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యం అయినా కేంద్రంలోకి అనుమతి ఉండదన్నారు. ఎన్నికల నేపథ్యంలో సభలు, సమావేశాలు ఉంటున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలను గుర్తించి పరీక్షకు ఆలస్యం కాకుండా ముందుగానే కేంద్రం వద్దకు చేరుకోవాల న్నారు. హాల్ టికెట్లను తప్పని సరిగా తీసుకురావాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులూ కేంద్రంలోకి అనుమతి లేదన్నారు.

ఆయన అ'సత్య ప్రసాద్'..!

ప్రజాశక్తి-అనంతపురం

ధర్మవరం బిజెపి అభ్యర్థి సత్య ప్రసాద్ చెప్పేవన్నీ అబద్ధలేనని, అతడి మాటలు నమ్మొద్దని అల్లూరి భాస్కర్ నాయుడు అనే వ్యక్తి ఆరోపించారు. సోమవారం నాడు అనంతపురం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్యకుమార్ ఒక పెద్ద మోసకారి అని ఆరోపించారు. ఆయన బిజెపి, ఆర్ఎస్ఎస్ కూడా కాదని అన్నారు. వెంకయ్యనాయుడు పిఎ పనిచేయడమే ఆయన అర్హత అని చెప్పారు. ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఉన్నప్పుడు పిఎగా పనిచేసే సమయంలో తప్పులు చేయడంతో ఆయన్ను మధ్యలోనే తొలగించారని తెలిపారు. ఇప్పుడు ఈ అసత్యకుమార్ ధర్మవరంలో బిజెపి అభ్యర్థిగా

అతడు బిసి కాదు..ఓసి ..

ఉన్నాడని, అతడి మాటలు నమ్మొద్దని ఆయన చెప్పారు. నిజంగా బిజెపిలో కష్టపడి పనిచేసిన వారికి అవకాశం లేకుండాపోయిందని ఆరోపించారు. ఇటువంటి మాయమాటలు చెప్పేవారికి టిక్కెట్లు ఇచ్చారన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం కూడా డబ్బులు గుంజడం కోసమేనని ఆరోపించారు. ఎన్నికల అనంతరం ఆయన ఇక్కడ కనిపించడని అన్నారు. ఇటువంటి వ్యక్తిని ఎన్నికల్లో గెలిపించొద్దని ప్రజలను కోరుతు న్నానని ఆయన తెలిపారు. అసలు ఆయన బిసి కాదని, ఓసి అని సర్టిఫికెట్‌ను చూపించారు. ప్రజలను తాను బిసినని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శంకర్

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరులో మండలంలో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి ఆదిఆంధ్ర సాకే శంకర్ సోమవారం నాడు విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆసుపత్రి నుంచి మిట్టమీది దాకా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎం.శివశంకర్ ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి ఎం.రామయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి రాము, ఐద్వా నాయకురాలు వెంకటమ్మ పాల్గొన్నారు.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Kandikunta Venkata Prasad, Door No.3-5 Beside Rama Swamy Temple, Hindupur Road, Kadiri-515 591, Sri Sathya Sai District.**

Name of Political Party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **General Elections of Legislative Assembly, A.P. 2024**

Name of Constituency : **161-KADIRI constituency**

I Kandikunta Venkata Prasad ,(name of candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Not applicable	Cr.No. 247/2023 of Kadiri Town P.S. 19-09-2023	Crime Stage	Sec.188; 341 r/w 34 of IPC: Disobedience to order duly, promulgated by public servant; Punishment for wrongful resistant; ACt done by several persons in furtherance of common intention.
2	Not applicable	Cr.No. 244/2023 of, Kadiri Town P.S. , 16-09-2023	Crime Stage	Sec.143, 341;188 r/w 149 of 1PC. Being member of unlawful assembly; Punishment for wrongful resistant; Disobedience to order duly promulgated by public servant] every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
3	Not applicable	Cr. No. 167/2023 of Anantapur II Town P.S. 27-09-2023	Crime Stage	Sec.188, 341 r/w 34 of IPC. Disobedience to order duly promulgated by public servant; Punishment for wrongful resistance; Act done by several persons in furtherance of common Intention.
4	Not applicable	Cr.No. 92/2023 of Kadiri Town P.S. 27-02-2023	Crime Stage	Sec.147, 148, 307, 324, 506 r/w 149 of IPC; Sec.3(1)(r)(s) of SC, ST POA Act. Punishment for rioting; rioting armed with deadly weapons; attempt to murder; voluntarily causing hurt by dangerous weapons or means; punishment for criminal intimidation; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object; intentionally insults or intimidates with intent to humiliate a member of a'Scheduled Caste or a Scheduled Tribe in any place within public view.
5	Not applicable	Cr.No. 91/2023 of Kadiri Town P.S. 26-02-2023	Crime Stage	Sec.147, 148, 332 r/w 149 of IPC. Punishment for rioting; rioting armed with deadly weapons; voluntarily causing hurt to deter public servant from his duty; every member of unlawful assembly guilty of offence, committed in prosecution of common object.
6	Not applicable	Cr.No. 90/2023 of Kadiri Town P.S. 26-02-2023	Crime Stage	Sec.147, 148, 448, 324, 353 r/w 149 of IPC Punishment for rioting; rioting armed with deadly weapons; punishment for house trespass; voluntarily causing hurt by dangerous weapons or means; assault or criminal force to deter public servant from discharging of his duty; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.

7	Not applicable	Cr. No. 88/2023 of Kadiri Town P.S. 25-02-2023	Crime Stage	Sec.147, 148, 353, 506 r/w 149 of IPC. Punishment for rioting; rioting armed with deadly weapons; assault or criminal force to deter Public servant from discharging of his duty; punishment for criminal intimidation; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
8	Not applicable	Cr. No. 314/2022 of Kadiri Town P.S. 21-11-2022	Crime Stage	Sec.341, 188, 143 r/w 149 of IPC. Punishment for wrongful resistant; Disobedience to order duly promulgated by public servant; Being member of unlawful assembly; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
9	Not applicable	Cr. No. 279/2022 of Kadiri Town P.S. 14-10-2022	Crime Stage	Sec.153-A, 500, 505, 509 of IPC. Promoting enmity between two groups; punishment for defamation; statements conducing to public mischief; word, gesture or act intended to insult the modesty of a women.
10	Not applicable	Cr. No. 242/2022 of Kadiri Town P.S. 24-08-2022	Crime Stage	Sec.353 r/w 34 of IPC. Assault or criminal force to deter public servant from discharging of his duty; Act done by several persons in furtherance of common intention.
11	Not applicable	Cr. No. 579/2021 of Kadiri Town P.S. 07-11-2021	Crime Stage	Sec.504, 506, 509 r/w 34 IPC Sec.66- E, 67-A IT Act, 2008. Intention to insult with intend to provoke breach of peace; punishment for criminal Intimidation; word, gesture or act intended to Insult the modesty of a women; Act done by several persons in furtherance of common Intention; whoever intentionally or knowingly captures, publishes or transmits the image of a private area of a person without his/her consent under circumstances violating the privacy of person; punishment for publishing or transmitting of material containing sexually explicit act in electronic form.
12	I AJFCM Court, Anantapuramu	Cr.No. 275/2021 of Anantapur 11 Town' P.S. 24-05-2021	Summons stage	Sec.188 of IPC, Sec.51(b), 54 DMA, 2005: Disobedience to order duly promulgated by public servant; Failure of an officer to perform the duty under the Act; Punishment for false, warning.
13	Not applicabl	Cr.No. 243/2021 of Kadiri Town P.S. 29-05=2021	Crime stage	Sec.188 r/w 34 of IPC;-Sec.51(b) of D.M.Act, 2005: Disobedience to order duly promulgated by public servant; Act done by several persons in furtherance of common intention; Failure of an officer to perform the duty under the Act.
14	Not applicabl	Cr.No. 188/2021 of White Fields P.S.	CrI. P.No. 1621 /2023 filed before Karnataka High Court; stayed, further investigation.	Sec.506; 447, 324 r/w.34 of IPC. Punishment for criminal intimidation; Criminal trespass; voluntarily causing hurt by dangerous weapons or means; Act done by several persons in furtherance of common intention.

అనంత అభివృద్ధిని చూడండి : మేయర్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

ఈ ఐదేళ్ల లో వైసీపీ ప్రభుత్వం అనంతపురం నగరంలో చేపట్టిన అభివద్ధిని కళ్లుండి చూడలేని కబోదులు టిడిపి వాళ్లని అనంతపురం నగర మేయర్ వసీం ఎద్దేవా చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం అనంత పర్యటనకు వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు, టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ చేసిన విమర్శలు వారి దిగజారుడ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ముస్లిములకు గుర్తింపును ఇచ్చే వైసిపి ప్రభుత్వం తనను మేయర్‌ను చేసిందన్నారు. దీనిని గుర్తించకుండా ముస్లిములను అవహేళన చేసేలా తనను డమ్మీ మేయర్ అంటూ చంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. టీడీపీ కూటమి ఇప్పటికే ముస్లిముల రిజర్వేషన్లను ఎత్తేస్తామని ప్రకటించిందన్నారు. దీన్ని బట్టి ఎన్‌డీఏ కూటమి ముస్లిం మైనారిటీలకు ఇస్తున్న ప్రాధాన్యత ఏమిటో అర్థం చేసుకోవచ్చన్నారు. అనంతపురం నగరం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తెస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవమే అన్నారు. అందుకు అనుగుణంగానే రూ.760 కోట్లతో డిపిఆర్ సైతం సిద్ధం చేసి గత జూన్ 5న కేంద్ర మంత్రి ఉపేంద్ర యాదవ్‌ను కలిసి అందజేశామన్నారు. ప్రస్తుతం ఈ విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. అన్నారు. డంపింగ్ యార్డ్‌లో సైతం బయో మైనింగ్ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు సైపుల్లా బేగ్, అనిల్ కుమార్ రెడ్డి, ఖాజా పాల్గొన్నారు.

విద్యా విధాన పరిషత్ కమిషనర్‌తో భేటి

ప్రజాశక్తి-వజ్రకరూరు

విద్యా విధాన పరిషత్ కమిషనర్ సరళను ఎపి అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి పామన్న, అనంతపురం జిల్లా అధ్యక్షులు ఎస్‌ఎండి.షఫీ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ సంఘం నాయకులు సుబ్రమణ్యం, వేణుగోపాల్, హాజీవలి, యల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి

పోస్టల్ బ్యాలెట్ కోసం ఎరలు..!

గుర్తించి అవసరమైన మేరకు డబ్బులిచ్చి తమకు ఓటు వేయాలన్న ప్రలోభాలు మొదలయ్యాయి. ఈ రకంగా మొదలైన ప్రలోభాలు కళ్యాణదుర్గంలో ఉద్రిక్తతలకు దారి తీశాయి. అధికార వైసిపి నాయకులు తమ పార్టీకి ఓటు వేయాలని ఉద్యోగులకు డబ్బులతో ఎర వేస్తున్న సమయంలో టిడిపి నాయకులు గుర్తించి అడ్డుకునే ప్రయత్నాలు చేయడంతో ఘర్షణ వాతవరణం చోటు చేసుకుంది. ఇకపోతే అనంతపురంలో తిరస్కరించడం చర్చనీయాంశం అయ్యింది. ఇలా చాలా చోట్ల గుట్టుగా పోస్టల్ బ్యాలెట్‌లను కొనుగోలు చేసే చర్యలు కొనసాగుతున్నాయి.

ఇప్పటికి 40.15 శాతం ఓటింగ్

అనంతపురం జిల్లా పరిధిలోకి వచ్చే ఎనిమిది నియోజకవర్గాలతోపాటు ఇక్కడ ఓటు ఉండి ఇతర జిల్లాలోనున్న ఉద్యోగులు అందరివీ కలిపి మొత్తం 26,150 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారున్నారు. ఇందులో చూస్తే ఇప్పటి వరకు 10,499 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 40.15 శాతం మంది ఇప్పటి వరకు ఓటును వేసియున్నారు. ఇంకా ఇందులో అత్యధికంగా తాడిపత్రిలో 50 శాతం ఓటింగ్ జరిగింది. ఈ నియోజకవర్గం పరిధిలో 2388 ఓటర్లు ఉండగా 1200 ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతపురం అర్బన్‌లో 6594 మంది ఓటర్లకుగానూ 2773 మంది ఓటు వేశారు. ఇక్కడ 42.06 శాతం ఓటింగ్ ఇప్పటి వరకు జరిగింది. ఇక రాప్తాడులో 3528 మంది ఓటర్లకుగానూ 1377 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉరవకొండలో 2124 ఓట్లకుగానూ 909 మంది ఓట్లు వేశారు. గుంతకల్లులో 3032 మంది ఓటర్లకుగానూ 1366 మంది ఓట్లు వేశారు. శింగనమలలో 1810 ఓట్లకుగానూ 680 మంది, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 2566 ఓట్లకుగానూ 948 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాయదుర్గంలో 1877 ఓట్లకుగానూ 579 ఓట్లు వేశారు. ఈనెల 10వ తేది వరకు సమయముండటంతో ఆలోపు ఓటింగు శాతం మరింత పెరిగే అవకాశాలున్నాయి.

కళ్యాణదుర్గంలో ఉద్రిక్తత

ఆవరణంలోనే వైసిపి నాయకులు రాళ్ల దాడి చేశారు. అక్కడే ఉన్న పట్టణ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నరసింహకు రాళ్ల దెబ్బలు తగిలాయి. వైసీపీ నాయకులు స్కార్పియో వాహనంలో డబ్బులు ఉంచుకుని పంపిణీ చేస్తున్నట్లు గుర్తించిన టిడిపి నాయకులు పోలీసుల సమక్షంలోనే అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య సుమారు గంటపాటు ఘర్షణ వాతావరణం జరిగింది. పరిస్థితి తీవ్రం కావడంతో డీఎస్పీ శ్రీనివాసులు, సిఐలు నాగరాజు, హరినాథ్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. టిడిపి, వైసిపి మద్దతుదారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. పోస్టల్ బ్యాలెట్‌లకు డబ్బులు పంపిణీ చేస్తున్న కానిస్టేబుల్ శివను వెంటనే సస్పెండ్ చేయాలని, వైసిపి నాయకుల దౌర్జన్యంపై చర్యలు తీసుకోవాలని ఆర్‌ఒ, డీఎస్పీలకు టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు.

అంగన్‌వాడీలపై ఒత్తిడి...
అడ్డుకున్న టిడిపి నాయకులు

పోస్టల్ బ్యాలెట్లు వేసేందుకు అంగన్వాడీ ఉద్యోగులు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద క్యూ కట్టారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పొందేందుకు టిడిపి, వైసిపి నాయకులు పోటీ పడ్డారు. ఓటుకు రూ.3000 ఇస్తామని బహిరంగంగానే పోలింగ్ కేంద్రాల వద్ద పార్టీల మద్దతుదారులు డబ్బులు ఎర వేశారు. ఈ సమయంలో కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద టిడిపి, వైసిపి నాయకుల మధ్య ఘర్షణ నెలకొంది. స్థానిక సిడిపిఒ శ్రీదేవి వైసిపి అభ్యర్థి తలారి రంగయ్య జిల్లా వాసి కావడంతో ఆయనకు మద్దతుగా అంగన్వాడి ఉద్యోగులపై ఆమె ఒత్తిడి చేసి ఓట్లు వేయించుకునే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలో సిడిపిఒను పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ నుంచి తొలగించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. కాగా అంగన్వాడి ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా ఓటు వేసేందుకు వివిధ శాఖల ఉద్యోగులు క్యూ కట్టారు.

శ్రావణిశ్రీని పరామర్శించిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పుట్లూరు

వడదెబ్బ కారణంగా రెండు రోజుల నుంచి అనంతపురంలోని ఇంటి వద్ద వైద్యసేవలు అందుకుంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని మండల టిడిపి నాయకులు సోమవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో టిడిపి కార్యనిర్వాహణ కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, మండల కన్వీనర్ శివశంకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, రంగినేపల్లి నాయుడు, తదితరులు ఉన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో టిడిపి నాయకులు కులశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న 'సూపర్ 6' పథకాలను వివరించారు. అంతేగాకుండా టిడిపి అధికారంలోకి వస్తే ఇంటింటికీ కుళాయి, వీధిలైట్లు, మురికి కాలువల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.



బండారు శ్రావణిశ్రీని పరామర్శిస్తున్న పుట్లూరు మండల టిడిపి నాయకులు

కావున వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బండారు శ్రావణిశ్రీ, అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామచంద్రనాయుడు, వెంకటనాయుడు, తాజ్, జైడు, రాజేష్, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

వికేంద్రీకరణతో గ్రామస్థాయిలోనే అభివృద్ధి

వైసిపి ఐటి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-పామిడి

అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా గ్రామస్థాయిలోనే అభివృద్ధి జరుగుతుందని వైసిపి ఐటి జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయంలో ఐటీ వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి వికేంద్రీకరణ చేయడం ద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇందుకోసమే సిఎం జగన్ మూడు రాజధానుల అభివృద్ధిని మేనిఫెస్టోలో చేర్చారన్నారు. కాగా రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 95వేల క్యూసెక్కుల నీటిని 800 అడుగుల నుంచి తీసుకునేలా నిర్మించారన్నారు. వీటి ద్వారా హంద్రీనీవా కాలువ నుంచి అనంతపురం చెరువులన్నింటికీ నీటిని తరలించుకోవచ్చన్నారు. అలాగే రైతుల కోసం జగనన్న భూసురక్ష పేరుతో అత్యాధునిక



వైసిపి ఐటి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

పరికరాలతో సర్వే చేయించి డిజిటల్ డాక్యుమెంట్ల రూపంలో భద్రపర్చి రైతులకు అందిస్తున్నారన్నారు. ఇప్పటికే పలుగ్రామాల్లో తొలిదశ పూర్తయిందన్నారు. ఈనేపథ్యంలో అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గౌరప్ప, నాయకులు జ్ఞానేశ్వర్, హరినాథ్, చంద్రశేఖర్‌రెడ్డి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

సిఐటియు నాయకుల హర్షం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలోని పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ అధికారులు సోమవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండలు తీవ్రమైన నేపథ్యంలో మున్సిపల్ కార్మికులకు మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ, టోపీలు పంపిణీ చేయాలని సిఐటియు అనుబంధం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎటిఎం నాగరాజు, కె.నాగభూషణం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్‌ను వినతిపత్రం అందజేశారు. ఇందుకు స్పందించి కమిషనర్ వెంటనే స్పందించి ఎంహెచ్ఓ విష్ణుమూర్తి ద్వారా కార్మికులకు మంచినీటి సదుపాయంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంహెచ్ఓ విష్ణుమూర్తి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఎంత సేవ చేసినా తక్కువే అన్నారు. 47 డిగ్రీల ఎండను సైతం లెక్కజేయకుండా కార్మికులు విధులు



ఓఆర్ఎస్ ప్యాకెట్లను తీసుకెళ్తున్న అధికారులు

నిర్వహిస్తున్నారన్నారు. ప్రస్తుతం నీరు, ఓఆర్ఎస్ పంపిణీ చేశామని, త్వరలోనే మజ్జిగ, టోపీలు కూడా అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ అనంతపురం ప్రజలకు అనుకూలంగా కార్మికుల సంఖ్య పెంచితే అనంతపురం మరింత సుందరీకరణ అవుతుందన్నారు. అలాగే మున్సిపల్ కార్మికులకు దాహం తీరుస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఎంహెచ్ఓకు ధన్యవాదాలు తెలిపారు.

15	Not applicable	Cr.No. 73/2021 of Kadiri Town P.S. 14-03-2021	Crime Stage	Sec.188, 143, 153-A r/w 149 of IPC. Disobedience to order duly promulgated by public servant; Being member of unlawful assembly; Promoting enmity between two groups; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
16	Not applicable	Cr.No. 72/2021 of Kadiri Town PS. 10-03-2021	Crime Stage	Sec.143 r/s 149 of IPC. Being member of unlawful assembly; every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
17	Not applicable	Cr.No. 211/2019 of Kadiri Town P.S. 30-08-2019	Crime Stage	Sec.147, 186, 341 r/w 149 of IPC and Sec.32 of Police Act, 1861. Punishment for rioting; obstructing public servant in discharging of public functions; punishment for wrongful resistant; every member of unlawful assembly guilty of offence'committed in prosecution of common object; and someone doesn't follow the rules.
18	Not applicable	Cr.No. 70/2019 of Kadiri Town P.S.	Crime Stage	Sec.188 of IPC. Disobedience to order duly promulgated by public Servant.
19	AJFCM Court, Kadiri	Cr.No. 38/2019 of Kadiri Rural P.S.	Examination stage	Sec.285, 435,188 "r/w 34 of IPC. Negligent conduct with respect to fire or combustible matter; mischief by fire or explosive substance with intent to cause damage to amount of one or ten rupees; Disobedience to order duly promulgated by public servant; Act done by several persons in furtherance of common Intention.
20	Not applicabl	Cr.No. 57/2018 of Kadiri Town P.S.	Crime Stage	Sec.323, 506 r/w 34 of IPC. Punishment for voluntarily causing hurt; Punishment for criminal intimidation; Act done by several persons In furtherance of common Intention.
21	AJFCM Court, Kadiri	Cr.No. 120/2018 of Kadiri Town P.S.	Crime Stage	Sec.500, 506, 109 r/w 34 of IPC and Sec.156 (3) of Cr.P.C. Punishment for defamation; Punishment for criminal intimidation; punishment of abetment if the Act abetted is committed in consequence and where no express provision is made for its punishment; and any magistrate empowered u/Sec.190 may order such an investigation as above mentioned.

(B) Details about cases of conviction for criminal offences:

Sl. No	Name of Court & Date (s) of Order (s)	Description of office (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	The candidate Convicted on 31-05-2016 in C.C.No.2/2003 on the file of the Principal Special Judge for CBI Cases, Hyderabad. The candidate filed CRL.A.No.454/2016 on the file of the Hon'ble High Court of Telangana is filed and	Sec.120-B, 419, 420, 467, 468 and 471 of I.P.C. Sentenced to undergo R.I. for 5 years and fine of Rs.1,00,000/-; R.I. for 3 Years and fine of Rs.50,000/-; R.I. for 5 Years and fine of Rs.1,00,000/-; R.I. for 7 years and fine of Rs.5,00,000/-; R.I. for 7 years and fine of	The candidate filed CRL.A.No.454/2016 on the file of the Hon'ble High Court of Telangana is filed and the same was allowed on 22-03-2024, setting aside the impugned judgment, Dt.31-05-2016 passed by the Prl.Spl.Judge for CBI Cases, Hyderabad in CC.No.2/2003 and

	the same was allowed on 22-03-2024, setting aside the impugned judgment, Dt.31-05-2016 passed by the Prl.Spl.Judge for CBI Cases, Hyderabad in CC.No.2/2003 and acquitted the charges framed against the candidate.	Rs.5,00,000/- and R.I. for 3 years and fine of Rs.50,000/- respectively.	acquitted the charges framed against the candidate.
2	The candidate convicted on 15-11-2017 in C.C.No.33/2007 on the file of the Principal Special Judge for CBI Cases, Hyderabad. The candidate filed CRL.A.No.1382/2017 on the file of the Hon'ble High Court of Telangana is filed and the same was allowed on 22-03-2024, setting aside the impugned judgment, Dt.15-11-2017 passed by the Prl.Spl.Judge for CBI Cases, Hyderabad in CC.No.33/2007 and acquitted the charges framed against the candidate.	Sec.120-B, 420, 420 r/w 511, 471, 471 r/w 511 of I.P.C. Sentenced to undergo R.I. for 3 years and fine of Rs.10,000/-; R.I. for 3 Years and fine of Rs.50,000/-; R.I. for 1 Year each and fine of Rs.25,000/-; R.I. for 5 years and fine of Rs.2,00,000/-; R.I. for 2 years and fine of Rs.1,00,000/- respectively.	The candidate filed CRL.A.No.1382/2017 on the file of the Hon'ble High Court of Telangana is filed and the same was allowed on 22-03-2024, setting aside the impugned judgment, Dt.15-11-2017 passed by the Prl.Spl.Judge for CBI Cases, Hyderabad in CC.No.33/2007 and acquitted the charges framed against the candidate.
1	Not applicable	Not applicable	Not applicable

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:

1. The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in newspapers shall be published in font size of atleast 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.

5, The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Forma C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a) In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned. (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned.

Sd/-
KANDIKUNTA VENKATA PRASAD,
161-KADIRI Assembly Constituency,

కాంగ్రెస్ తోనే అభివృద్ధి

ప్రజాశక్తి- పరిగి


ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులు

రాష్ట్రాభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తప్ప మరో మార్గం లేదని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఏపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటీ శ్రీధర్ ఓటర్లను కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం పరిగి మండల కేంద్రంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు రాష్ట్రానికి చాలా కీలకమన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప రాష్ట్ర పురోభిబృద్ధి జరిగే అవకాశం లేదన్నారు. కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తీసుకొచ్చిందన్నారు. ఇది ప్రజల మెచ్చిన మేనిఫెస్టో అని అన్నారు. పెనుగొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బోయ నరసింహులు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులుతో పాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈశ్వరప్ప, రామాంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి : సీనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి-హిందూపురం

ఖైదీలు జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనలతో మెలగాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ సూచించారు. సోమవారం స్థానిక సబ్ జైలును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే కేసుల్లో నిందితులుగా ఉన్నారు.. ఎప్పటి నుంచి జైలులో ఉంటున్నారు.. న్యాయవాది ఉన్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు రావడం వల్ల కుటుంబ మర్యాద దెబ్బతినడంతో పాటు ఆర్థికంగా కూడా ఇబ్బందులకు గురి కావాల్సి ఉంటుందన్నారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్న వారు వివరాలను తెలియజేస్తే ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే జైలులో అందుతున్న సౌకర్యాలు, భోజనం నాణ్యత, ఆరోగ్యంపై జాగ్రత్తలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారి అంజి నాయక్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు పార్వతి, జ్ఞానేష్, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి తదితరులు పాల్గొన్నారు.

కందికుంట సమక్షంలో టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కదిరి టౌన్


పార్టీలోకి చేరిన వారితో 'కందికుంట'

కదిరి రూరల్ మండలపరిధిలోని బూరుగుపల్లి సర్పంచి భాస్కర్ తో పాటు వాలంటీర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారందరికీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. పత్ర సామాజికవర్గం వారికి కమ్యూనిటీ హాలును పూర్తి చేసి అప్పగించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

నల్లచెరువు : మండలకేంద్రంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌కు మద్దతుగా ఆపార్టీ నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచి పంచరత్నమ్మ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రవేశపెట్టిన పథకాల గురించి అవగహన కల్పించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

'పురం' ఎన్నికల ప్రచారంలో బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం


రోడ్ షోలో బాలకృష్ణ

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆపార్టీ హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం హిందూపురం పట్టణంలోని కొల్లకుంట, ఇందిరమ్మ కాలనీ, కొట్నూరు,చౌడేశ్వరి కాలనీ,ఆర్టీసీ కాలనీ త్యాగరాజు నగర్, ముక్కడిపేట తదితర ప్రాంతాల్లో రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణకు ఆయా ప్రాంతాల్లో నాయకులు గజమాలలతో స్వాగతం పలికారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4వేలు పింఛను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజినప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, న్యాయవాది శివశంకర్‌తో పాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
మంగళవారం 7
మే, 2024

బిజెపి చేతిలో టిడిపి, వైసిపి కీలుబొమ్మలు

కాంగ్రెస్ రాష్ట్ర మీడియా కమిటీ ఛైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

బీజేపీకి టిడిపి, వైసిపిలు కీలు బొమ్మలుగా మారి కట్టు బానిసలుగా వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా కమిటీ ఛైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రాబోతుందన్నారు. అటు కర్నాటకలో 5 గ్యారంటీలతో, ఇటు తెలంగాణలో 6 గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చామన్నారు. ఏపీలో పదేళ్ల తర్వాత తాము 9 గ్యారెంటీలతో ప్రజలలోకి వెళుతున్నామన్నారు. ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ టిడిపి, వైసిపిలకు ధీటుగా ఎన్నికలలో నిలిచిందన్నారు. కేంద్రంలో బిజెపి రైతు వ్యతిరేక బిల్లు, పౌరసత్వ బిల్లు, మణిపూర్ లో జరిగిన అరాచకంపై బిల్లు, 370 ఆర్టికల్ బిల్లు సభలో ప్రవేశపెడితే వాటికి టిడిపి వైసిపి మద్దతు తెలిపాయని విమర్శించారు. ఐదేళ్ల టిడిపి, మరో ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాభివృద్ధి శూన్యమన్నారు. పోలవరం ప్రాజెక్టు అటకెక్కించారని కడప స్టీల్ ప్లాంట్ నిర్మించలేదని విమర్శించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పోరాటాలతో సాధించుకున్నామని అలాంటి ఫ్యాక్టరీని కార్పొరేట్ సంస్థలకు తెగనమ్మేందుకు బిజెపి కంకణం కట్టుకుందని ఆరోపించారు. ఈవిషయంపై టిడిపి, వైసిపి మౌనం పాటిస్తున్నాయని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులలో వైసిపి, టిడిపికి ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లే అని అన్నారు. మతతత్వ రైతు వ్యతిరేకి అయిన బిజెపిని ఓడించడానికి కాంగ్రెస్ వామపక్షాలతో పాటు కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని ఇండియా వేదికగా ఏర్పడి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో వైసిపి, టిడిపి పాలనలో విసిగిన ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయం ఒక్క ఇండియా వేదికనని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కాంగ్రెస్ పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే పుట్టపర్తిలో జూనియర్, డిగ్రీ కళాశాలలతో పాటు పాలిటెక్నికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. టిడిపి, వైసిపి పాలనను ప్రజలు చూశారని ఒక్కసారి కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మహిళ కన్వీనర్ ఖాజీ షకీరా, మండల కన్వీనర్లు పుట్ల గంగాధర్, పఠాన్ గౌస్‌బాషా, రవికుమార్, నజీర్, లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణ ప్రధానం

ప్రత్యేక పోలీస్ ఎన్నికల పరిశీలకులు దీపక్ మిశ్రా


సమావేశంలో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

ఎన్నికల ప్రక్రియను బాధ్యతగా తీసుకొని శాంతిభద్రతలు పటిష్టంగా పర్యవేక్షించాలని ఎన్నికల ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల సంసిద్ధతపై జిల్లా ఎన్నికల పోలీస్ పరిశీలకులు, ఎన్నికల వ్యయ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు అన్బు కుమార్, దీపక్ రామచంద్ర తివారి, ఖర్చుల పరిశీలకులు రీధం భాడ్జ, వి.నాయక్, అమిత్ కుమార్, అడిషనల్ ఎస్పీ విష్ణు తదితరులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఇందుకోసం అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని పోలింగ్ స్టేషన్లో 100 శాతం వెబ్ కాస్టింగ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రౌడీషీటర్లు, గొడవలకు దిగే వారిపై పూర్తి నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. హోమ్ ఓటింగ్ కు సంబంధించి 38 టీములను ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలను చెక్కు పోస్టులు ఏర్పాటు చేశామని వాహనాలు తనిఖీలు చేపట్టామని ఎస్పీ పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సహదేవుడు, జిల్లాలోని డీఎస్పీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు'

సమస్యలు పరిష్కరించే వారికే మా ఓట్లు : టివి.రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

'మా ఇంట్లో ఓటు అమ్మబడవు.. 25ఏళ్లుగా మా కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించే వారికే మా ఓట్లు..' అంటూ నగరంలోని లెక్చరర్స్ కాలనీలో ఉన్న తన ఇంటికి ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కోశాధికారి టి.వి.రెడ్డి ఫ్లెక్సీ అతికించారు. ఈపోస్టర్‌ను కాలనీ అధ్యక్షులు, విశ్రాంత ఆర్ఐఒ కిష్టప్ప ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఎన్నికల కోసం వస్తున్న అభ్యర్థులను సమస్యలపై ప్రశ్నిస్తే ఏ సమస్య అయినా త్వరితగతిన పరిష్కరించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో టివి.రెడ్డి కుటుంబ సభ్యులతోపాటు కాలనీ ఉపాధ్యక్షులు పి.సురేష్, సహాయ కార్యదర్శి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఎదుట కుటుంబసభ్యులు

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇనాయతుల్లా

ప్రజాశక్తి-హిందూపురం


విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపితో అంటకాగుతున్న టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇనాయతుల్లా అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం పట్టణంలో వివిధ ప్రాంతాలలో వామపక్ష నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం, రోడ్ షో నిర్వహించారు. రహమత్ పురంలో జరిగిన కార్యక్రమంలో ఇనాయతుల్లా మాట్లాడుతు వైసిపి పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో మునిగిపోయిందన్నారు. మోడీ ఏలుబడిలో దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నీరు కారుస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న ఎన్డీఏ కూటమికి బుద్ధి చెప్పాలని అన్నారు. హిందూపురంలో ఎన్నో దశాబ్దాలుగా ఉన్నా నీటి సమస్యను తీర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. నిర్వహణ చేతగాక కమీషన్ల కోసం ఇప్పటి, అప్పటి ఎమ్మెల్యే బాలకృష్ణ నీటివాటా లేని గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటిని తీసుకు రావాడం కోసం హిందూపురం పురపాలక సంఘాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తనను, హిందూపురం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సమద్ షాహీన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాదాపీర్, కాంగ్రెస్ నాయకులు రఫూఫ్ సాబ్, మహబూబ్ బాష తో పాటు పెద్ద ఎత్తున వామ పక్ష నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


రోడ్ షోలో పాల్గొన్న నాయకులు

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు ఏర్పాట్లు

ప్రజాశక్తి-హిందూపురం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో పనిచేస్తూ పోస్టల్ బ్యాలెట్ పొందిన ఉద్యోగులు మంగళ, బుధవారాల్లో తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చని హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అభిషేక్ కుమార్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు అర్హత పొందిన ఉద్యోగులు మున్సిపల్ పరిధిలోని కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, తహశీల్దార్ శివ ప్రసాద్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




సమస్యలు బోలెడు.. పరిష్కరించేదెన్నడు..?

సమస్యల వలయంలో రాయదుర్గం నియోజకవర్గం

దశాబ్దాలు గడిచినా కన్పించని అభివృద్ధి పట్టించుకోని పాలకులు





అనంతపురం జిల్లా కర్ణాటక రాష్ట్ర సరిహద్దున ఉన్న రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్న ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. ఇప్పటికీ 17 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగినా అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. అనేకమంది శాసనసభ్యులు రాయదుర్గానికి ప్రాతినిధ్యం వహించినా గత ఏడు దశాబ్దాల కాలంలో అభివృద్ధి అంతంత మాత్రమే. ఒకప్పుడు రాయదుర్గం బళ్లారి జిల్లాలో ఉండగా భాషా ప్రాతిపదికన రాష్ట్ర విభజన జరిగినప్పుడు బళ్లారి జిల్లాలోని రాయదుర్గం ఆంధ్రప్రదేశ్లో అనంతపురం జిల్లాలో చేర్చబడింది. అయితే అంతకు మునుపు రాయదుర్గంతో పాటు బళ్లారి జిల్లాలో ఉన్న ఇతర నియోజకవర్గాలు అప్పట్లో గణనీయ అభివృద్ధి సాధించాయి. రాయదుర్గం బళ్లారి జిల్లాలో ఉంటే అన్ని విధాల అభివృద్ధి చెంది ఉండేదని అప్పటికాలం వారు ఇప్పటికీ భావిస్తూ ఉంటారు.

ప్రజాశక్తి - రాయదుర్గం

కృష్ణ బేసిన్‌లోని భైరవానితిప్ప ప్రాజెక్టుకు వాస్తవానికి ఐదు టీఎంసీల నీటి కేటాయింపు ఉన్నప్పటికీ ఈ ప్రాజెక్టు కర్నాటక సరిహద్దున నిర్మించడంతో సామర్థ్యం రెండు టీఎంసీలకే కుదించారు. వేదవతి (హగరి) నదీ పరివాహక ప్రాంతం కర్నాటక రాష్ట్రంలో ఉండగా బీటీ ప్రాజెక్టు ఎగువన కొత్తగా ఎలాంటి ఆనకట్టలు నిర్మించరాదని నిబంధనలు ఉన్నప్పటికీ నాలుగు చోట్ల ఆనకట్టలు నిర్మించడంతో బీటీ ప్రాజెక్టుకు నీటి రాక కరువైంది. జీడిపల్లి నుండి బిటి ప్రాజెక్టుకు కృష్ణా జలాలు ఎత్తిపోతల పథకం కింద చేపడతామని గత పదేళ్లుగా ముఖ్యమంత్రులు చెప్పినప్పటికీ నేటికీ కార్యరూపం దాల్చలేదు. ఫలితంగా 12 వేల ఎకరాల ఆయకట్టు బీడుపడే స్థితికి చేరుకుంది.తుంగభద్ర ఎగువ కాలువ రాయదుర్గం నియోజకవర్గం గుండా అనంతపురం జిల్లా ఆంధ్ర రాష్ట్రంలో ప్రవేశిస్తుండగా, ఆధునీకరణ జరగక ఎగువన తరచూ కాలువకు గండ్లు పడటం, మరమ్మతులకు నోచకపోవడం వల్ల పూర్తి స్థాయిలో సాగునీటిని వినియోగించుకోలేని దుస్థితి నెలకొంది. దశాబ్దాలుగా పాలకులు ఆధునీకరణ పనులు చేపడతామని హామీలు ఇచ్చినప్పటికీ నేటికీ కార్యరూపం దాల్చలేదు. కనేకల్ వద్దగల ఎగువ కాలువ అక్విడెక్ట్ శిథిలావస్థకు చేరుకుంది. అయినప్పటికీ నూతన నిర్మాణం పనులు జరగలేదు. వేదవతి నది పశ్చిమం వైపున బొమ్మనహాళ్, కనేకల్ మండలాల్లో గత నాలుగు దశాబ్దాలుగా వేలాది ఎకరాలలో ఎడారీకరణ ప్రక్రియ వేగవంతం అవుతుండటంతో వాటిని శాశ్వత ప్రాతిపదికన నివారించే చర్యలు చేపట్టలేదు. నియోజకవర్గంలో ఏటేటా వర్షపాతం సగటు కంటే తక్కువ నమోదు అవుతుండగా చెరువులు నీరు లేక బీడుపడి ఉన్నాయి. బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు వద్ద రిజర్వాయర్ నిర్మించే ప్రతిపాదన ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఈ రిజర్వాయర్ నిర్మిస్తే తుంగభద్ర ప్రాజెక్టు నుండి రాష్ట్రానికి రావలసిన నీటి కోటాను నిల్వ ఉంచి అవసరానికి వాడుకునే వీలు ఉంటుంది.



డి హిరేహాల్ మండలంలో రాగి పర్వతాలలో ఇనుప ఖనిజం నిల్వలు పుష్కలంగా ఉన్నప్పటికీ ఇక్కడ ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలన్న దీర్ఘకాలికంగా ప్రతిపాదన ఉన్నప్పటికీ పరిశ్రమ ఏర్పాటు కార్యరూపం దాల్చలేదు. ఉక్కు, ఇనుము కర్మాగారాలు పరిమిత సంఖ్యలో ఉన్నప్పటికీ ఇక్కడ లభించే ముడి ఇనుప ఖనిజం ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతోంది. ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేస్తే వేలాదిమందికి ఉపాధి కల్పన లభిస్తుంది. డి హిరేహాల్ మండలం ఓబులాపురం వద్ద, రాయదుర్గం మండలం 74 ఉడేగోళం, వేపరాల వద్ద పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు దీర్ఘకాలంగా ఉన్నప్పటికీ అవి అమలుకు నోచుకోలేదు. నియోజకవర్గంలో నిరుపయోగంగా ఉన్న భూములలో గాలిమరలు, సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన భూములను సద్వినియోగం చేయడంతో పాటు అవసరమైన విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు.





రాయదుర్గం, డి హిరేహల్‌లో వేలాదిమంది రెడీమేడ్ గార్మెంట్స్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. రాయదుర్గం మండలం 74 ఉడేగోళంలో జౌళి, చేనేత శాఖ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వం నుండి పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు కరువై ఏర్పాటు చేసిన ఆరు పరిశ్రమలలో ఐదు మూతపడ్డాయి. మిగిలిన 50 ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదు. 'పుర' పథకం కింద రాయదుర్గంలో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేసినప్పటికీ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఉత్పత్తిదారులకు సౌకర్యాలు, రాయితీలు కల్పించాల్సింది పోయి వారి నుండి పెద్ద మొత్తంలో రాయల్టీని అంచనా వేస్తోంది. దీంతో కోట్లాది రూపాయల పెట్టుబడి, మిషన్లు నిరుపయోగమయ్యాయి. రాయదుర్గంలో రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమ చిన్న తరహా కుట్టు పరిశ్రమ మాదిరి ఇంటింటా విస్తరించి ఉండగా వీటిపై ఎలాంటి విద్యుత్ రాయితీ లభించడం లేదు. రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు రాయితీలు కల్పిస్తామని ప్రకటించి నప్పటికీ ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. పెరిగిన ముడి సరుకుల ధరలు, జిఎస్టి తదితర వాటివల్ల వ్యాపారాలు తగ్గి రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమ మూతపడే స్థితికి చేరుకుంది. ఒకప్పుడు చేనేత పరిశ్రమగా పేరుగాంచిన రాయదుర్గం రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమనుప్రభుత్వం తగిన విధంగా ఆదుకోకపోతే గార్మెంట్ పరిశ్రమ అంతరించి ప్రజలు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటుంది.



రాయదుర్గం రైల్వే స్టేషన్‌కు 119 సంవత్సరాల చరిత్ర ఉంది. రైల్వే స్టేషన్ నూతన భవనాల నిర్మాణం దశాబ్దంగా నత్తనడకన నడుస్తోంది. రాయదుర్గం నుండి తుమకూరు నూతన రైలు మార్గ నిర్మాణం గత 15 సంవత్సరాలుగా కొన సాగుతూనే ఉంది. ఇది పూర్తి కావడానికి మరో పదేళ్లు పట్టిన ఆశ్చర్యపోనక్కరలేదు. రాయదుర్గం మీదుగా అనేక రైళ్లు ఇటు బెంగుళూరు, బళ్ళారి వైపు వెళుతున్నప్పటికీ ఇక్కడ ఆగే రైళ్ల సంఖ్య వేళ్లపై లెక్క పెట్టవచ్చు. పాలకులు పట్టించుకోకపోవడం వల్ల రైలు రవాణా సౌకర్యాలు రాయదుర్గంలో అంత మాత్రంగా ఉన్నాయి. రాయదుర్గం మీదుగా అనంతపురం నుండి కర్నాటక రాష్ట్రంలోని హొనగల్ వరకు 544 డిడి జాతీయ రహదారి ఏర్పాటు చేసినప్పటికీ రైలు మార్గంపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం వలన జాతీయ రహదారి నిర్మాణం అసంపూర్తిగా ఉండి ఇప్పటికీ భారీ రవాణా వాహనాలు పట్టణం మీదుగాఈ వెళుతూ సామాన్య వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. పట్టణంలో అనంతపురం, కనేకల్లు వైపు వాహనాల రాకపోకలకు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మంజూరై దశాబ్దాలు గడిచిన అసంపూర్తిగా ఉండిపోయింది. నిత్యం కనీసం పాతిక, 30 సార్లు రైల్వే గేట్లు వేయడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు భవనాల శాఖ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయక, పని పూర్తి చేయలేక ఆ నెపాన్ని రైల్వే శాఖ పై వేస్తోంది. 74 ఉడేగోళం జాతీయ రహదారి వద్ద నుండి బళ్లారి రోడ్డును కలుపుతూ రాయదుర్గం పట్టణం వెలుపల బైపాస్ రోడ్డులో నిర్మించాల్సి ఉండగా నిధులు మంజూరు కాక పని చేపట్టలేదు. దీంతో భారీ రవాణా వాహనాలు పట్టణం మీదుగా వెళుతున్నాయి. పట్టణంలో బళ్లారి రోడ్డును తక్షణం విస్తరించాల్సిన అవసరం ఉంది. అనంతపురం రహదారి, కనేకల్ రహదారిపై రైల్వే లైన్ మీదుగా ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయాల్సి ఉంది.

రాయదుర్గం పట్టణంలో అవసరమైన మురుగునీటి, వర్షపు నీటి పారుదల వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రతి ఏడాది వర్షాకాలంలో కురిసిన చిన్నపాటి వర్షానికి పల్లపు ప్రాంతాలు జలమయమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాయదుర్గం కొండ ప్రాంతం నుండి వచ్చే వర్షపు నీరు, పట్టణం నుండి వెలువడే మురుగు నీరు పట్టణం నుండి వెలుపలికి వెళ్లేందుకు అవసరమైన వెడల్పుతోకాలువలు ఏర్పాటు చేయకపోవడం వల్ల తరచూ ప్రజలు ముంపు సమస్యను ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారి నిర్మాణం సందర్భంగా మురుగు, వర్షపు నీరు ముందుకు వెళ్లేందుకు అవసరమైన తూములు జాతీయ రహదారి వద్ద దూరదృష్టితో ఆలోచించి నిర్మించకపోవడంతో ప్రతి ఏడాది వాన నీటి ముంపునకు పల్లపు ప్రాంత ప్రజలు గురికాక తప్పడం లేదు. దీనిని శాశ్వత ప్రాతిపదికన నివారించాల్సిన అవసరం ఉంది. రాయదుర్గం పట్టణ రెండు దశాబ్దాల అభివృద్ధికి అవసరమైన శాశ్వత ప్రణాళిక రూపకల్పనకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు ప్రైవేట్ సంస్థకు అప్పగించినప్పటికీ వాటిని ఆమోదించినా అమలుకు అవసరమైన నిధులు మంజూరు చేయకపోవడం వల్ల అభివృద్ధి జరగలేదు. రాయదుర్గం పురపాలక సంఘానికి పట్టణంలో అనేక చోట్ల విలువైన స్థలాలు ఉన్నాయి. సంఘం ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి ఈ స్థలాలలో వాణిజ్య సముదాయాలను నిర్మించి అద్దెకు ఇస్తే ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. పాత మున్సిపల్ కార్యాలయం, కూరగాయల మార్కెట్ మొదటి అంతస్తు నిరుపయోగంగా పడి ఉన్నాయి. పట్టణానికి తాగునీరు అందించే డాక్టర్ వైఎస్ఆర్ రక్షిత తాగునీటి పథకం వల్ల పురపాలక సంఘం విద్యుత్ సంస్థకు ఏటా సుమారు నాలుగు కోట్ల రూపాయల విద్యుత్ చార్జీలు చెల్లించాల్సి వస్తోంది పురపాలక సంఘం వద్ద వీటిని చెల్లించేందుకు నిధులు లేకపోగా ప్రభుత్వం మంజూరు చేసే ఆర్థిక సంఘం నిధులలో సగానికి పైగా విద్యుత్ చార్జీలకు జమ చేయబడుతున్నాయి. పురపాలక సంఘం ఐదు మెగావాట్ల సామర్థ్యం గల సొంత సౌర, గాలిమరల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్న పక్షంలో విద్యుత్ చార్జీల చెల్లింపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించుకోవచ్చు. ఆ దిశగా పాలకులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.పట్టణంలో బళ్లారి రోడ్డు హనుమంతప్పకుంట వద్ద పురపాలక సంఘానికి కంపోస్ట్ యార్డ్ ఉంది. వీటి చుట్టూ గృహ నిర్మాణాలు జరగడంతో పాటు స్థలం హిందూ, క్రైస్తవ శ్మశాన వాటికలు, కామన్ ఫెసిలిటీ సెంటర్‌కు కేటాయించడంతో కంపోస్ట్ యార్డ్ స్థలం కుంచించుకుపోయింది.ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గోనబావి వద్ద బీసీ ఆశ్రమ పాఠశాల భవనాల నిర్మాణం, మోడల్ పాఠశాల వద్ద ఇండోర్ స్టేడియం నిర్మాణం అసంపూర్తిగా ఉన్నాయి. వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల కేంద్రం కనేకల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానికులు చాలా కాలంగా కోరుతున్నారు.

-ఎన్నికలలో ప్రజలను ఓట్లు అడిగే రాజకీయ పార్టీ నాయకులు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కషి చేస్తామని స్పష్టమైన హామీ ఇస్తే వారికి ప్రజల నుండి ఓట్ల రూపంలో మద్దతు లభించే అవకాశం ఉంది.

'కందికుంట'కు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-గాండ్లపెంట

కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌కు మద్దతుగా సోమవారం మండలం లోని కటారుపల్లి, గొల్లపల్లి దళితవాడ, దాసరవాడ్లపల్లి, తదితర గ్రామాల్లో తెలుగుతమ్ముళ్లు విస్తృతంగా ప్రచారం చేశారు. టిడిపి మండల కన్వీనర్ సి.కొండయ్య, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలనను ప్రజలకు వివరించారు. ఎన్‌డిఎ ప్రభు త్వం అధికారంలోకి వస్తే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్‌ను, ఎంపిగా బికె.పార్థసారథిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపిటిసి జయరాం కృష్ణారెడ్డి, డి.గంగరాజు, పి.కేశవరెడ్డి, పి.రామచంద్రారెడ్డి, డి ఆనంద్, బి.నర్సారెడ్డి, అక్రమ్‌బాషా, బోరు రవి. బి.మనోహర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మండలంలోని కెంచానపల్లి, ఆవులదట్ల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఆయన కూలీలతో మాట్లాడి పనుల గురించి తెలుసుకున్నారు. ఫారం ఫండ్, అమృత్ సరోవర్ పనులను పరిశీలించారు. రోజుకు రూ. 300 కూలి వచ్చేలా పనులు చేసుకోవాలని కూలీలకు సూచించారు. వేసవి కావడంతో వేకుజమన పనులకు వచ్చి నిర్దిష్ట కొలతలతో పనులు చేసుకోవడం వల్ల త్వరితగతిన ఇళ్లకు చేరుకోవచ్చు అన్నారు. ఆయన వెంట ఎపిడి ఆయేషా, ఎపిఒ దేవరాజ్, ఈసి నాగభూషణం, టిఎ నరసింహులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి

కొండూరులో గ్రామసభ

లేపాక్షి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కొండూరు గ్రామంలో సోమవారం ఎస్ఐ గోపి ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రూరల్ సిఐ ఈరన్న హాజరై మాట్లాడుతూ ఓటు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 13వ తేదీ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గొడవలు, ఇబ్బందులు సృష్టించకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి సహకరించాలని సూచించారు. అలాగే కల్లూరు, కొండూరు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాను పరిశీలించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

8న కందికుంట రోడ్ షో

తనకల్లు : మండలంలోని బాలసముద్రం పంచాయతీ పరిధిలోని కొక్కంటి క్రాస్, లక్ష్మిరెడ్డి టమోటా మండి లో సోమవారం టిడిపి మండల కన్వీనర్ తొట్లిరెడ్డి శేఖర్‌రెడ్డి పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు తనకల్లులో కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ రోడ్ షో ఉంటుందని మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు శంకర్‌నాయుడు, రాజారెడ్డి, చంద్ర, ప్రవీణ్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, ఉత్తన్ననాయక్, మల్లికార్జున, రవి, కిషోర్, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

8న వక్కలిగల సమావేశం

మడకశిర : పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో ఈ నెల 8వ తేదీ నిర్వహిస్తున్న కుంచితి వక్కలిగ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, నారాయణగౌడ్, మంజునాథ్, గణేష్, కృష్ణమూర్తి, శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే కుంచిటి వక్కలిగల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గతంలో టిడిపి కుంచితి వక్కలిగలకు రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్ కేటాయించి గౌరవించిందన్నారు.

దుర్వాసన సమస్యకు పరిష్కారం

లేపాక్షి : మండలంలోని కల్లూరు పంచాయతీ పరిధిలో ఉన్న చెరువులో నీరు ఇంకిపోవడంతో చేపలు మృత్యువాత పడడంతో చుట్టుపక్కల ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో సోమవారం సిపిఎం నాయకులు రాజప్ప స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఇఒఆర్‌డి శివన్న పంచాయతీ సిబ్బందితో కలిసి చెరువు వద్దకు చేరుకొని జెసిబి సాయంతో చనిపోయిన చేపలను పూడ్చి వేయించారు.

అడ్మిషన్లు ప్రారంభం


సోమందేపల్లి : పెనుకొండ పట్టణంలోని ఎపి గిరిజన బాలికల పాఠశాలలో అడ్మిషన్ల ప్రకియను ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 3వ తరగతి ఎస్టీ-32, ఎస్సీ-5, బీసీ-2, ఓసి-1, 4వ తరగతి ఎస్టీ- 35, 5వ తరగతి ఎస్టీ-31, 6వ తరగతి ఎస్టీ- 22, 7వ తరగతి ఎస్టీ-11, 8వ తరగతి ఎస్టీ-8, 9వ తరగతి ఎస్టీ-18 సీట్లు(ఖాళీలు)కు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

మద్యం, బైక్ స్వాధీనం.. వ్యక్తి అరెస్టు

కళ్యాణదుర్గం : కర్నాటక నుంచి తరలిస్తున్న మద్యం, బైక్‌ను స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేసినట్లు కంబదూరు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ములుగునూరు గ్రామానికి చెందిన తిమ్మరాజు నుంచి 432 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

రొద్దం : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా టిడిపి ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ఈవిఎంలో ఓటు వేయడంపై వృద్ధులకు అవగాహన కల్పించారు. మండలంలోని తురకలాపట్నం గ్రామంలో తెలుగుతమ్ముళ్లు ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, తెలియని వారికి అవగాహన కల్పించారు.



అవగాహన కల్పిస్తున్న టిడిపి నాయకులు

C M Y K

జగన్ పాలనలో వ్యవసాయం నిర్వీర్యం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

సిఎం జగన్ దోపిడీ పాలనలో వ్యవసాయాన్ని, రైతాంగాన్ని భ్రష్టుపట్టించారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ధ్వజమెత్తారు. ఆయన సోమవారం కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ వీధుల్లో రోడ్ షో నిర్వహిస్తూ వైసిపి అరాచకాలను ఎండగట్టారు. 2019 ఎన్నికల్లో మద్యపాన నిషేధం చేస్తామని హామీ ఇచ్చి లక్షలాది మంది సామాన్య ప్రజలను మోసం చేశారన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో నకిలీ మద్యం విక్రయిస్తూ సామాన్యుల జీవితాలతో ఆడుకున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికడతానని పలు ఆంక్షలు విధించి ప్రజలు, కార్మికులకు ఇసుక దొరక్కుండా చేసి దోపిడీకి పాల్పడ్డారని గుర్తు చేశారు. రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు, సేద్యం, తదితర వ్యవసాయ పనిముట్లు ఇవ్వకుండా మోసం చేశాడన్నారు. టిడిపి అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడంతో పాటు రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చిత్తశుద్ధితో అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందడమే తన లక్ష్యమన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, అంబికా లక్ష్మీనారాయణను ఎంపిగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



బెస్తరపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న టిడిపి అభ్యర్థి సురేంద్రబాబు

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

ఎపి ఎమ్మార్పీఎస్, డిహెచ్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-మడకశిర

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి కె.సుధాకర్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ, డిహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఆర్ హనుమంతు స్పష్టం చేశారు. వారు సోమవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు సామాజిక న్యాయం జరగాలన్నా, రానున్న రోజుల్లో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం దక్కాలన్నా కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని తెలిపారు. దండు వీరయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రక్షించుకోవడమే లక్ష్యమన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. బిజెపిని మళ్లీ గెలిపిస్తే రిజర్వేషన్లకు భారీ ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ ఎన్నికలు చాలా కీలకమని మన బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు సరైన తీర్పు ఇవ్వాలని కోరారు. విదేశాల్లో మూలుగుతున్న నల్లధనం, దేశంలోని ప్రతి కుటుంబానికి రూ. 15 లక్షలు, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీలను అమలు చేయకపోగా లాభాల్లో వున్న బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, రైల్వే,, పోర్టులు, విమానాశ్రయాలు, అన్నింటినీ ప్రయివేట్ పరం చేశారని ఎండగట్టారు. ఇండియా కూటమి అధికారంలోకి రావడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి సమర్థుడైన కె.సుధాకర్‌ను చట్టసభకు పంపించే బాధ్యత నియోజకవర్గ ప్రజలదే అన్నారు. కార్యక్రమంలో టిఎన్.భాగ్యలక్ష్మి, నాయకులు ఎం.శ్రీనివాస్, మోతిరామ్‌నాయక్, రామచంద్ర, టిఆర్.అంజి, ఉగ్రప్ప, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపి ఎమ్మార్పీఎస్, డిహెచ్‌పిఎస్ నాయకులు

ప్రజల భూములు కాజేసేందుకే

'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'

హిందూపురం ఎంపీ అభ్యర్థి బికె. పార్థసారధి

ప్రజాశక్తి-సోమందేపల్లి



దేశంలో ఇప్పటి వరకూ బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ లాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయలేదని, మరి ఆ చట్టం చేయడానికి ఎపి సిఎం జగన్ ఎందుకు తొందరపడ్డారని హిందూపురం పార్లమెంట్ టిడిపి ఉమ్మడి అభ్యర్థి బికె.పార్థసారధి సోమవారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. ప్రజల భూములను కబ్జా చేసేందుకే వైసిపి ప్రభుత్వం లాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ భూ భక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదని నాటకాలు ఆడుతున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడ ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలన్నారు. లాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ. 8 లక్షల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా ఉన్నాయని, కోర్టుల రక్షణను తొలగించడానికే రెవెన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాలను కట్టబెడుతూ లాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చారన్నారు. వైసిపికి ఓటు వేయడమంటే మన భూమి, ఆస్తి హక్కులపై అధికారాన్ని పూర్తిగా వైసిపి నాయకులకు కట్టబెట్టినట్లే అన్నారు. మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైసిపి ప్రభుత్వాన్ని, జగన్‌ను ఓడించాలని కోరారు. మన భూములకు రక్షణ ఉండాలంటే టిడిపికి ఓటు వేసి, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్, గ్లాస్, కమలం గుర్తుకు బటన్ నొక్కి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.


సంక్షేమ పథకాల అమలు జగన్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి-సోమందేపల్లి

సంక్షేమ పథకాల అమలు సిఎం జగన్‌తోనే సాధ్యమని ఎర్రమంచి పంచాయతీ సర్పంచి నాగమూర్తి పేర్కొన్నారు. ఆయన సోమవారం పెనుకొండ మండలంలోని హరిపురం గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఉషశ్రీచరణ్, ఎంపిగా బోయ శాంతమ్మను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో చెన్నకేశవ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ముమ్మర ప్రచారం

రొద్దం : పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్, హిందూపురం ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మకు మద్దతుగా సోమవారం మండల వైసిపి నాయకులు గ్రామాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి వైసిపి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో నాయకులు అక్కులప్ప, సి.నారాయణరెడ్డి, బి.నారాయణరెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, సోమిరెడ్డి, పాల్గొన్నారు.



పెనుకొండలో ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

'కూటమి' అభ్యర్థులను గెలిపించాలి

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో మాదిగలతోపాటు అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. సిఎం జగన్ రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశాడన్నారు. ప్రజల అస్తిత్వం, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతపురం అర్బన్‌లో దగ్గుపాటిని, ఎంపీ అభ్యర్థిని అంబికాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అత్యంత ఎక్కువ నష్టపోయింది దళితులే అన్నారు. ఎందుకంటే ఐదేళ్లలో దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పి టిడిపిని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ, ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ మధు, నాయకులు కదిరప్ప, నాగార్జున, మాజీ కార్పొరేటర్ సరపూటి రమణ, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వెంకటేష్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి శివకుమార్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


మేము సైతం పోస్టర్‌ను విడుదల చేస్తున్న తెలుగు ప్రొఫెసర్ వింగ్ నాయకులు

'మేము సైతం' పోస్టర్ ఆవిష్కరణ

అనంతపురం : తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో 'మేము సైతం.. మన రాష్ట్రం కోసం' అనే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ సోదరి కిన్నెర, టిఎన్‌ఎస్‌వి ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు బొందలవాడ శివకృష్ణచౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి వింగ్ నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ, గడపగడపకూ వెళ్లి చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్‌నాయుడు, జగదీష్‌చౌదరి, కరుణాకర్‌నాయుడు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, కొప్పుల నరేష్, పవన్‌కుమార్ చౌదరి, జగ్గు, బాబా సలాం, అమర్, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన బొందలవాడ శివకృష్ణచౌదరి


చంద్రబాబుతో బొందలవాడ శివకృష్ణచౌదరి

నార్పల : మదనపల్లిలోని హెలిప్యాడ్ వద్ద టిడిపి అధినేత చంద్రబాబును నార్పల మండలానికి చెందిన బొందలవాడ శివకృష్ణచౌదరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివకృష్ణచౌదరి మాట్లాడుతూ రాష్ట్రం అంధకారం నుంచి బయటపడా లన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్నా టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తానా మాజీ అధ్యక్షులు వేమన సతీష్, కట్టా దొరస్వామి నాయుడు, చెంచు వేణుగోపాల్ రెడ్డి, హరీష్ కుమార్, నాగార్జున, కొండిశెట్టి ప్రవీణ్ కుమార్, నరసాపురం జగదీష్, మడుగుపల్లి రాజేష్, కరుణాకర్, లోకేష్, బాబా సలాం, రామ్మోహన్ పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

నార్పలలో వైసిపి ఎన్నికల ప్రచారం

నార్పల : మండల కేంద్రంలో వైసిపి నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బాలనాగ వీధి, ఉయ్యాలకుంట కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణను గెలిపించాలని కోరారు. అదేవిధంగా వైసిపి నాయకులు రఘునాథరెడ్డి, మురుసు రమణారెడ్డి, సంజీవరెడ్డి, లోకనాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దిద్దికుంట కేశవరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కోటవీధి, మెయిన్ బజార్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఖాదర్‌వలిఖాన్, శ్రీరాములు, శివయ్య, గోపాల్, గోపాల్‌రెడ్డి, భాస్కర్, భాస్కర్‌నాయుడు, అమీర్ బాషా, జిలాన్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

8న మాదిగల జయహో ఆత్మీయ సభ

వజ్రకరూరు : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉరవకొండలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ గాంధీ హరిజన హాస్టల్ ప్రాంగణంలో మాదిగల జయహో ఆత్మీయ సభ నిర్వహించనున్నట్లు ఎంఆర్‌పిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు వై.కె.విశ్వనాథ్, మాజీ నాయకురాలు సరస్వతమ్మ, రాష్ట్ర నాయకులు స్మార్ట్ మధు మాదిగ, జిల్లా అధ్యక్షులు హరిగోపాల్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. కావున ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : సిఐ


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బెలుగుప్ప : ప్రశాంత ఎన్నికలకు ప్రతిఒక్కరూ సహకరించాలని సిఐ ప్రవీణ్‌కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సై కాలనీలో పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నాయన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమించి గొడవలు, అల్లర్లు చేస్తే కేసులు నమోదు చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎవరెన్ని కుట్రలు చేసినా.. జగన్ వెంటే జనం

ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు


ప్రచారంలో పాల్గొన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-పుట్లూరు

ఎవరెన్ని కుట్రలు చేసినా రాష్ట్ర ప్రజలంతా జగనన్న వైపే ఉన్నారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి, నాగిరెడ్డిపల్లి, నాయకునిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల నుంచి ఏ పల్లెకు వెళ్లినా తనను సోదరుడిలా భావించి ఆశీర్వదిస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో బర్త్, క్యాస్ట్ సర్టిఫికెట్‌తోపాటు ఏ సర్టిఫికెట్లు కావాలన్నా మండల కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరిగేవారన్నారు. అయితే జగనన్న ప్రభుత్వం వచ్చాక గ్రామానికే ప్రభుత్వ సేవలు తీసుకొచ్చారన్నారు. రెండేళ్ల కరోనా కష్టకాలంలో ప్రపంచమంతా వణికిపోయినా జగనన్న మాత్రం ఎక్కడా సంక్షేమాన్ని ఆపకుండా ప్రతి ఇంటికీ అందించారన్నారు. ఇవన్నీ భరించలేని టిడిపి నాయకులు ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. వీటిని ప్రజలు నమ్మకుండా వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శింగనమల మార్కెట్ యార్డు ఛైర్మన్ బి.సునీత, ఎంపిపి రాఘవరెడ్డి, గూడూరు ఎంపిటిసి నాగార్జునరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకట్రామిరెడ్డి, రామాంజులరెడ్డి, ఆదినారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, రమణ, నాగేశ్వర్‌రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు


ప్రజాశక్తి-గుత్తి

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకట రామిరెడ్డికి మద్దతుగా వైసిపి నాయకులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా డోన్ వైసిపి పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి, నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, డి.హుస్సేన్‌పీరా, సివి.రంగారెడ్డి, కోనా నిశాంత్‌రెడ్డి తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.విశాలాక్షి, నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, జి.గోవర్ధన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ యాదవ్, మల్లయ్యయాదవ్, బేడల వెంకటరాముడు, సర్పంచి చిదంబరి, వైస్ ఎంపిపి నాగేశ్వరమ్మ, విశ్వనాథరెడ్డి, రామ రంగారెడ్డి, ఎస్.రామయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : మండలంలోని కొండాపురంలో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డిని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెమ్మక చెన్నకేశవరెడ్డి, కొండాపురం సునీల్‌కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

వజ్రకరూరు : కూడేరు మండలం కలగళ్ల గ్రామానికి చెందిన 15 కుటుంబాలు సోమవారం వైసిపిలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గార్లదిన్నె కిట్టయ్య, బోయ శేఖన్న, శ్రీనివాసులు, కప్పల వెంకటేష్, సుగాలి భాస్కర్‌నాయక్, రాజు, గోపి రామన్న, గోపాల్, నాగరాజు, దొడగట్ట నాగరాజు, ఆగి వన్నూరప్ప తదితరులకు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వైసిపిలో చేరినట్లు తెలిపారు.


వైసిపిలోకి చేరిన వారితో ప్రణయ్‌రెడ్డి

తాగునీటి సమస్య రానీయొద్దు : ఎంపిడిఒ


మాట్లాడుతున్న ఎంపిడిఒ సుబ్బరాజు

ప్రజాశక్తి-బెలుగుప్ప

వేసవిని దృష్టిలో ఉంచుకుని మండలవ్యాప్తంగా గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ సుబ్బరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పెద్దన్న అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పింఛన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలతో కలిసి ఇంటింటికీ వెళ్లి 98 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, వైస్ ఎంపిపి పుష్పావతి, సింగిల్‌విండో అధ్యక్షులు బి.శివలింగప్ప, సర్పంచులు రామిరెడ్డి, పురుషోత్తం, విద్యుత్ శాఖ అధికారి గంగాధర్, పంచాయతీ సెక్రటరీలు జగదీష్, శ్రీరాములు, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును సిఎంను చేసుకుందాం..


ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-నార్పల

వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామని టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సుల్తాన్‌పేట, గారబావి కొట్టాలలో టిడిపి నాయకులు ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీ, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రతాప్‌చౌదరి, ఆలం నాగార్జుననాయుడు, తెలుగు యువత చంద్రబాబు, నడిమింటి రాము, మచ్చా సుధాకర్, టివిలు రామానాయుడు, మంగళ పురుషోత్తం, గణేష్, జాఫర్‌వలి, తలారి హరీష్, మహేష్, ప్రసాద్‌నాయుడు, మురళీ, కార్తీక్, ఆటో లోకనాథ్, కిష్టమ్మ, మణెమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి

సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి


బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-మడకశిర

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన గుడిబండ మండలం దిన్నెహట్టి గ్రామంలో సమాశం నిర్వహించారు. రఘువీరా మాట్లాడుతూ దివంగత సిఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో మంత్రిగా తాను నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. గ్రామాల్లో రోడ్లు, భవనాలు, కళాశాలలు పూర్తి చేయడంతో ఇతర ప్రాంతాల విద్యార్థులు వచ్చి చదువు కుంటున్నారన్నారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కె.సుధాకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అర్ధాంతరంగా నిలిచిపోయిన హంద్రీనీవా కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రతి చెరువుకూ నీరంది స్తామన్నారు. ప్రతి గ్రామానికి శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. రాళ్ల అనంతపురం సమీపంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నిలిచిపోయిన రైల్వే పనులను పూర్తి చేస్తామన్నారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఒక్కలిగ సామాజిక వర్గాన్ని బీసీ నుంచి ఓబీసీలో చేర్చడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం చోళగిరి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బెంగళూరు నివాసి జూలేగౌడ్ తన అనుచరులతో రఘువీరా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మందలపల్లి నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థులను గెలిపించండి

బాలయ్య సతీమణి వసుంధరదేవి

ప్రజాశక్తి-లేపాక్షి

హిందూపురం టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా సోమవారం బాలకృష్ణ భార్య వసుంధరాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి లేపాక్షి గ్రామపంచాయతీ పరిధిలోని సోమిరెడ్డిపల్లి, గొంగటిపల్లి, గలిబిపల్లి, కుర్లపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బాలకృష్ణను, ఎంపీగా బికె.పార్థసారధిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆమె వెంట మండల కన్వీనర్ జయప్ప, ఎంపిటిసి లలితమ్మ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, గంగాధర్, మహిళలు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి


ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం కొత్తచెరువులో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముస్లిం కాలనీ, మసీదు వీధి, ఎస్సీ కాలనీ, బసవన్న కట్ట, ధర్మవరం రోడ్డు, నెహ్రూ సర్కిల్‌లో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు, బ్యాలెట్ నమూనా పేపర్‌లను పంపిణీ చేసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుతో పాటు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ. 500కే గ్యాస్ సిలిండర్, పింఛను రూ. 4 వేలు, కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య, ఇల్లు లేని వారికి రూ. 5 లక్షల రుణంతో పాటు ఇంటి నిర్మాణం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, తదితర సంక్షేమ పథకాలను దశల వారీగా అమలు చేస్తుందన్నారు. బిజెపి పాలనలో మత తత్వంతో ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే హిందూ మతం గురించి ప్రజలకు చెప్పి ఓటు వేయించుకొని అభివృద్ధిని విస్మరించారన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి పాలన చేస్తున్నా రని, ఎన్నికల్లో ఓటుతో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి బిజెపికి మద్దతు పలుకుతున్నాయన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆయన వెంట మండల కన్వీనర్ బెల్లం నజీర్‌బాషా, నాయకులు సమీవుల్లాఖాన్, రహీంఖాన్, రాహుల్, మోహన్, మారాల ఓబులేసు, రవి, గౌస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దాం

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారథి, సవితమ్మ


బికె.పార్థసారథి, సవితమ్మలకు గజమాల వేసి స్వాగతం పలుకుతున్న తెలుగుతమ్ముళ్లు

ప్రజాశక్తి-గోరంట్ల

టిడిపి గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేద్దామని హిందూపురం ఎంపీ, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారథి, సవితమ్మ, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వారు మండలంలోని మల్లాపల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. వారు మాట్లాడుతూ సైకో జగన్‌ను ఇంటికి సాగనంపాలంటే సమిష్టిగా, ఐక్యతగా ఉండి టిడిపి అభ్య ర్థుల గెలుపు కోసం పని చేయాలని కోరారు. వైసిపి నాయకుల దౌర్జన్యాలను అంతం చేసే సమయం ఆసన్నమైందన్నారు. కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటాం భయపడవద్దని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం పని చేసిన వారికి అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా విస్తృత ప్రచారం చేయా లన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, నాయకులు దేవా, నరసింహప్ప, ఫిరోజ్‌బాషా, వెంకట్‌రెడ్డి, మహమ్మద్, రంగారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం : కందికుంట


టిడిపి కండువా వేసి ఆహ్వానిస్తున్న కందికుంట

పజాశక్తి-నల్లచెరువు

ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. కందికుంట సోమవారం మండలంలోని ఉబిచెర్ల, మద్దిమడుగు, తవలంమర్రి, పంతులచెరువు గ్రామ పంచాయతీల్లో రోడ్ షో ద్వారా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె.పార్థసారథిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం పలువురు టిడిపిలో చేరగా కందికుంట పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

'సూపర్‌సిక్స్'తో అన్ని వర్గాలకు లబ్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు


ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న అభ్యర్థి ఎంఎస్ రాజు

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మె ల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు తెలిపారు. ఆయన సోమవారం మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తితో కలిసి గుడిబండ మండలం శంకరగల్లు, రాళ్లపల్లి, జంబులబండ పంచాయతీ ల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి జంబులబండ, రాళ్లపల్లి, శంకరగల్లులో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాశ్, భీమరాజు, లక్ష్మీనరసప్ప, లింగాయత్ సాధికార కన్వీనర్ దుర్గేష్, జయరామ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూములు కాజేసేందుకే 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా సీఎం జగన్‌రెడ్డి ప్రజల భూములకు ఎసరు పెట్టారని అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆరోపించారు. సోమవారం అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చారన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇప్పటి వరకూ బిజెపి రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రం లాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అమలు చేయలేదన్నారు. కోర్టుల రక్షణను తొలగించడానికే రెవెన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాలిను కట్టబెడుతూ లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చారన్నారు. ఇది న్యాయవ్యవస్థ పరిధిని తగ్గించే చర్య అన్నారు. ఇప్పటికే వైసిపి ఎమ్మెల్యేలు భూ కబ్జాలకు పాల్పడుతూ ఒక మాఫియా తయారయ్యారన్నారు. ఇప్పుడు ఏకంగా చట్టం తీసుకొచ్చి తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలంతా దీనిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దగ్గుపాటి శ్రీలక్ష్మికి చంద్రబాబు ప్రశంస

దగ్గుపాటి ప్రసాద్‌కు టికెట్ వచ్చిన రోజు నుంచి అలుపెరగకుండా ప్రచారం చేస్తున్న ఆయన సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మిని టిడిపి అధినేత చంద్రబాబు ప్రసంశించారు. అనంతపురం పర్యటనలో భాగంగా ఆదివారం రాత్రి చంద్రబాబు బెంగళూరు జాతీయ రహదారిలోని ఓ ఫంక్షన్ హాల్లో బస చేశారు. సోమవారం ఉదయం దగ్గుపాటి ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలసి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలో ప్రచారం జరుగుతున్న తీరు గురించి ఆరాతీసిన చంద్రబాబు ఎవరూ ఊహించని విధంగా దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మిని ప్రత్యేకంగా ప్రసంశించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను దగ్గుపాటి ప్రసాద్ సమన్వయం చేసుకునే పనుల్లో తలమునకలై ఉన్న సమయంలోనే ఆయన సతీమణి శ్రీలక్ష్మి నగరంలో విస్తృతంగా ఇంటింటా ప్రచారం సాగించారు. ఈ నాలుగైదు రోజులు ఇంకా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.



చంద్రబాబుతో దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు



మహిళలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్‌రెడ్డి

కాంగ్రెస్‌తోనే బడుగుల అభివృద్ధి

వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం కూడేరు మండల పరిధిలోని నారాయణపురం, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి పదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను ఆదరిస్తే రైతులు, నిరుద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి పదేళ్లుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీ చట్టాలను అమలు చేయకుండా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందన్నారు. బిజెపితో జతకట్టిన వైసిపి, టిడిపిలు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టాయన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్నా.. రాష్ట్రాల్లో అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి జరగాలన్నా కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కావున రానున్న సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామానికి చెందిన పలువురు నిఖిల్‌నాథ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎస్సీ, ఎస్టీ, జెఎసి రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, రామకృష్ణ, ఓబుళపతి, బుగ్గయ్య, రామ్మూర్తి, వార్డు సభ్యులు మహాలక్ష్మి, విజయ్, రామయ్య, వంశీ, శివ, పెన్నయ్య, ఆనంద్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రజలు ఆలోచించి ఓటేయాలి : విశ్వ

ప్రజాశక్తి-వజ్రకరూరు

'ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవి.. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి' అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉరవకొండ మండలం రాకెట్ల, రాకెట్ల తండా గ్రామాల్లో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, విశ్వేశ్వరరెడ్డి సోదరుడు వై.శ్రీనాథ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామంలోని సుంకులమ్మ అవ్వ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార రథంపై రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు గజమాలతో సత్కరించారు. అనంతరం గ్రామ కూడళ్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచి పని కూడా గుర్తుకు రాదన్నారు. ఎన్నికల తర్వాత మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. ఆయనలా మోసపూరిత హామీలు జగన్ ఇవ్వలేదన్నారు. సాధ్యమయ్యే హామీలు మాత్రమే ఇస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని గుర్తు చేశారు. ముఖ్యంగా రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులు, డ్వాక్రా మహిళలను నిలువునా మోసం చేశాడని విమర్శించారు. అందుకే మాట మీద నిలబడే జగన్ కావాలో, మోసం, దగా చేసే చంద్రబాబు కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. కాగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యే పదవికి అనర్హుడన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా ఉండి నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. కనీసం ప్రజల కష్టసుఖాలు తెలుసుకోకుండా కేవలం హైదరాబాద్, విజయవాడకే పరిమితమయ్యారని విమర్శించారు. ప్రజలకు అందుబాటులో లేని ఇలాంటి వ్యక్తికి ఈసారి ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. హంద్రీనీవాపై రాకెట్ల లిఫ్ట్ క్లియరెన్స్ పనులు వేగవంతమయ్యాయని, భూమి కోల్పోయిన రైతులకు పరిహారం కూడా మంజూరైందన్నారు. మనందరి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపు లిఫ్ట్ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగలంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శంకరనారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉరవకొండలోని 10వ వార్డు, హరిజనవీధి మూగ బసవన్న కట్ట, నవతా ట్రాన్స్‌పోర్ట్, కందారమ్మ, పెద్దమ్మ ఆలయాల ప్రాంతాల్లో యువనేత వై.ప్రణయ్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

గుంతకల్లులో విజయం సాధిస్తా : గుమ్మనూరు

ప్రజాశక్తి-పామిడి

మీ అందరి సహకారంతో వచ్చే ఎన్నికల్లో గుంతకల్లు ఎమ్మెల్యేగా తప్పకుండా విజయం సాధిస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పామిడి మండలం అనుంపల్లి, ఖాదర్‌పేట, కట్టకిందపల్లి, దిబ్బసానిపల్లి, రామగిరి ఎగువ తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరామ్ మాట్లాడుతూ ప్రజలందరి దీవెనలతో కచ్చితంగా విజయం సాధిస్తానన్నారు. మీరందరూ తప్పకుండా సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అఖండ మెజారిటీతో నన్ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తి : మండలంలోని కొత్తపేట, ఎంగిలిబండ గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌కు మద్దతుగా ఆయన సోదరులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గుమ్మనూరు సోదరులు నారాయణ, మహేంద్ర ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంకె.చౌదరి, ఎన్.కేశవనాయుడు, దిల్కా శీనా, రవితేజ, నారాయణస్వామి, బర్దివలి, జక్కలచెరువు గోవిందు, ప్రతాప్, ఇసాక్‌సాబ్, ఎస్ఎం.బాషా, పిల్లెల్లి కృష్ణయ్య, బోయ వేణుగోపాల్, టి.సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న గుమ్మనూరు జయరామ్

'తోపుదుర్తి' ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు : మండలంలోని పాపంపల్లి, ముట్టాల గ్రామాల్లో వైసిపి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న సిఎం కావాలన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో హిందూపురం ఎంపీగా బోయ శాంతమ్మ, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళకు నమస్కరిస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



శంకరనారాయణకు స్వాగతం పలుకుతున్న నాయకులు

భీమలింగేశ్వరస్వామి జాతరలో పాల్గొన్న శంకరనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం

విడపనకల్ మండలం గడేకల్ గ్రామంలో వెలసిన భీమలింగేశ్వర స్వామి జాతరలో అనంతపురం వైసిపి ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తన ఎంపీ స్థానం గెలవడంతోపాటు అనంతపురం జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి జగన్ మళ్లీ సిఎం కావాలని పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, నాయకులు ప్రసాద్, నీలకంఠారెడ్డి, దేవరాజ్, సోమిరెడ్డి, మల్లేష్, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన మాజీ కౌన్సిలర్



నంద్యాల రమేష్‌యాదవ్‌కు కండువా కప్పుతున్న చంద్రబాబు

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని సూరసింగనపల్లికి చెందిన మాజీ కౌన్సిలర్ నంద్యాల రమేష్‌యాదవ్ సోమవారం టిడిపిలో చేరారు. గతంలో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఈనేపథ్యంలో అనంతపురం పర్యటనకు వచ్చిన చంద్రబాబు నాయుడు సమక్షంలో అనంతపురం జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు జి.వెంకటశివుడు యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద్యాల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీలోని విరుపాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులపై టిడిపి నాయకులు ఆదివారం రాత్రి చేసిన దాడి ఘటనపై కేసు నమోదు చేసినట్లు సిఐ రాజా రమేష్ తెలిపారు. విరుపాపురం గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సుబ్బరాయుడు ఆదివారం రాత్రి బండ్లపల్లి క్రాస్ వద్ద నుండి వారి స్వగ్రామానికి వెళుతుండగా బండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చంద్రబాబు, మధు మరి కొంతమంది వారిని బెదిరించి దాడి చేశారని బాధితులు ఫిర్యాదు చేశారన్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ రాజా రమేష్ తెలిపారు.

ఓటమి భయంతోనే దాడులు : టిడిపి నాయకులు, కార్యకర్తలు ఓటమి భయంతోనే దాడులకు పాల్పడుతున్నారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. మండలంలోని విరుపాపురం గ్రామానికి చెందిన ప్రసాద్ రెడ్డి. సుబ్బారెడ్డి, సుబ్బారాయుడిపై టీడీపీ అల్లరి మూకలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. విషయం తెలుసుకున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వారిని సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రశాంతంగా ఉన్న పుట్టపర్తిలో అరాచకాలు సృష్టిస్తూ దాడులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుద్దుకుంట సతీమణి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

మున్సిపాలిటీ పరిధిలోని కర్నాటక నాగేపల్లి 9వ వార్డులో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి వైసిపిని గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి గీతా రెడ్డి, చెరువు భాస్కర్ రెడ్డి, అవార్డు కౌన్సిలర్ అనిత, పుడా చైర్ పర్సన్ లక్ష్మీ నరసమ్మ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి నారాయణ రెడ్డి, సాయిలీల రెడ్డి, కవితా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈశ్వరమ్మ వర్ధంతి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతిని పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సమాధి రోడ్డులో గల ఈశ్వరమ్మ సమాధి వద్ద సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్‌జె. రత్నాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ఈశ్వరమ్మ సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చక్రవర్తితో పాటు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పై సమగ్ర అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఎన్నికల నియమావళి పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని హింసాత్మకమైన సంఘటనలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా పోలీసులు ఉండాలని జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పీ చాంబర్లో , జిల్లా అదనపు ఎస్పీ, డీఎస్పీలతో కలిసి ఎన్నికల సమయంలో పోలీసులు తీసుకోవలసిన జాగ్రత్తలతో కూడిన పోలీస్ హ్యాండ్ బుక్‌ను ఎస్పీ సోమవారం విడుదల చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో అసాంఘిక శక్తుల ఆగడాలను చాకచక్యంగా తిప్పికొట్టాలన్నారు ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించడంలో పోలీస్ పాత్ర కీలకమైందన్నారు. ప్రజలు తమ ఓటు హక్కు ను స్వేచ్ఛగా వేసుకునే విధంగా వారిలో ఆత్మస్థైరాన్ని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్. విష్ణు, డీఎస్పీలు వాసుదేవన్, శ్రీలత, కంజాక్షన్, శ్రీనివాసులు, బాజీ జాన్ సైదా, శ్రీనివాసరావు, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎలక్షన్ సెల్ సిఐ విక్రమ్, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ పోలీసులు పాల్గొన్నారు.

తెలుగుతమ్ముళ్ల విస్తృత ప్రచారం


ప్రజాశక్తి -సోమందేపల్లి

టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని పెనుకొండ మాజీ ఎంపిపి, సీనియర్ నాయకులు కేశవయ్య పేర్కొన్నారు. ఆయన సోమవారం స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి పెనుకొండ మండలంలోని వెంకటగిరిపాళ్యంలో ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి వివరించి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపిగా బికె.పార్థసారధిని, ఎమ్మెల్యేగా సవితమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి అధికారంలోకి వస్తే పింఛను రూ. 4వేలు, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు నెలకు రూ. 1500, నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు, బీసీ రక్షణ చట్టం, చంద్రన్న బీమా, తదితర పథకాలు అమలు చేస్తుందన్నారు. అలాగే పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని ఇస్లాపురంలో టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో శ్రీరాములు, కౌన్సిలర్ గీతా హనుమంతు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కదిరి టౌన్

తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు. సోమవారం తనకల్లు మండలం పరిధిలోని టీ.సదుం పంచాయతీ బిసినివారిపల్లి గ్రామానికి చెందిన పి షరీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో రమణప్ప, శ్రీనివాసులు, రంగప్ప, జనార్ధన్, చలపతి, నాగరాజు, నాగరాజు తదితరులు వైసిపిలో చేరారు. వారికి ఆపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధి కోసం జగన్ కృషి చేస్తున్నారని అన్నారు. కదిరి నియోజకవర్గంలో బిఎస్ మక్బూల్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయన గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస నాయుడు, నాయకులు సంజీవరెడ్డి, భక్తవత్సల రెడ్డి, అమూల్ రెడ్డి, రెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఓటింగ్ విధానంపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

చిలమత్తూరు : వైసిపితోనే హిందూపురం నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని ఆపార్టీ సీనియర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మండల పరిధిలోని శెట్టిపల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిలమత్తూరు మండల పరిధిలోని చిలమత్తూరు పంచాయతీ, కోడూరు, సోమగట్ట, మొరసలపల్లి, పలగలపల్లి పంచాయతీలలో ఆయా పంచాయతీకి చెందిన వైసిపి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రచారం చేపట్టారు. ఈప్రచార కార్యక్రమంలో చిలమత్తూరు సర్పంచి సంధ్య, రాఘవేంద్ర రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కేతిరెడ్డి' ఇంటింటి ప్రచారం



ఎన్నికల ప్రచారంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తదితరులు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోమవారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సత్యసాయినగర్, దుర్గానగర్, సుందరయ్యనగర్, రేగాటిపల్లి రైల్వే గేట్ వరకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, చేనేత నాయకులు గడ్డం శ్రీనివాసులు,కోటిరెడ్డి బాలిరెడ్డి, 30వవార్డు కౌన్సిలర్ రమాదేవి, తోపుదుర్తి వెంకట్రాముడు, చిల్లా భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి, గజ్జల శివ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజక వర్గంలో ఈ సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయాన్ని ఎవరు ఆపలేరని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం స్థానిక డిబి. కాలనీ, శ్రీకంఠాపురం, అరుంధతి నగర్, 9వ వార్డు శ్రీ కంఠపురం సర్కిల్, సుంకలమ్మ గుడి వీధి, పులిమితి రోడ్డు, 10వ వార్డు ఆంజనేయస్వామి గుడి లైన్, డిఆర్ కాలనీ, లక్ష్మీపురం, కోటిపి రైల్వే స్టేషన్ రోడ్డుతో పాటు మాడల్ కాలోని తదితర ప్రాంతాలలో జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్‌తో కలిసి దీపిక రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, వైసిపి నాయకులు వేణురెడ్డి, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గోన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

పట్టణంలోని శ్రీకంఠపురం లోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు దీపిక, నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. టిడిపికి చెందిన అంజి, కదిరప్ప, హనుమంతు, సింహాద్రి, లక్ష్మప్ప, మూర్తి, నరసింహమూర్తి, లోకేశ్, ఈశ్వర్, పోతన్న, శీన, రామకష్ణ, రామంజితో పాటు దాదాపు 20 కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు.

అభివృద్ధికి పట్టం కట్టండి: టిడిపి



పార్టీలోకి చేరిన వారితో పల్లె సింధూర



ఎన్నికల ప్రచారంలో బాలకృష్ణ సతీమణి వసుంధర

ప్రజాశక్తి -బుక్కపట్నం

జగన్ దుర్మార్గపు పాలనను అంతమొందించి అభివృద్ధికి పాటుపడే టిడిపికి పట్టం కట్టాలని టిడిపి హిందూపురం ఎంపీ అభ్యర్థి పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. ఈ మేరకు వారు సోమవారం మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకో జగన్‌ను ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందన్నారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిలమత్తూరు : హిందూపురం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలక్రిష్ణను గెలిపించాలని బాలక్రిష్ణ సతీమణీ నందమూరి వసుంధరాదేవి కోరారు. ఈ మేరకు ఆమె చిలమత్తూరు మండల పరిధిలోని తుమ్మలకుంట టెక్స్ పోర్ట్ గార్మెంట్స్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి మహిళల కోసం రూపొందించిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, లక్ష్మినారాయణ యాదవ్, నాగరాజు యాదవ్, జనసేన నాయకులు రమణ, చిన్నా ప్రవీణ్, అగ్గిశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : మండలంలోని టీకుంట్లపల్లిలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర సమక్షంలో టీ కుంట్లపల్లి పంచాయతీకి చెందిన రామానుజులు, రఘునాథ్, రోహిణి, లక్ష్మీనారాయణ, ఈశ్వరమ్మ, నవ్యతో పాటు పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, సర్పంచి శ్రీదేవి, మాజీ జడ్పిటిసి ఓబుల్ రెడ్డి, స్థానిక సర్పంచి శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, ఆంజనేయులు, బోరు రమణతో పాటు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు పెద్ద బజారులో ఉన్న పలు వైసిపి కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరాయి. మాజీ మంత్రి పల్లె వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూఐదేళ్ల పాలనలో ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కు మద్దతుగా ఆయన సతీమణి కందికుంట యశోద దేవి పట్టణంలోని ఐదవ వార్డు నందు ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. నెల 13న జరిగే ఎన్నికల పోలింగ్‌లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరుగుతుందని, చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు పర్వీన్ భాను, జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్, చలపతి ఇతర నాయకులు పాల్గొన్నారు.